## శ్రీరాంపూర్ కాలనీ వాటర్ ట్యాంక్ ప్రాంతంలో ఘనంగా పోచమ్మ జాతర






సోమవారం 31 ఆగస్టు 2026 పేజీలు : 8




## కోల్ ఇండియా లిమిటెడ్ రూ.37,500 కోట్ల బొగ్గు గ్యాసిఫికేషన్ పథకం

# లాభమెంత? నష్టమెంత?

కోల్ ఇండియా లిమిటెడ్ రూ.37,500 కోట్ల బొగ్గు గ్యాసిఫికేషన్ పథకం. లాభమెంత? నష్టమెంత?

గ్యాసిఫికేషన్ పథకం లో ప్రైవేటీకరణ కు తలుపులు తెరిచే అవకాశం

కోల్ ఇండియా అభ్యంతరాలతో కొత్త చర్చ..

ప్రభుత్వ రంగ సంస్థలకు సమాన అవకాశాలు కల్పించాలన్న డిమాండ్




# తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రాం



మంచిర్యాలలో కూడా మరో కీలక ముందడుగు

50 వేల మందికి ఆహారం అందించే సామర్థ్యంతో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్

49,104 మంది విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాహార అల్పాహారం



# శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్‌పీ1 గని స్వర్ణోత్సవ వేడుకలు

## విశిష్ట అతిథిగా ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్

**మంచిర్యాల, 30, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి చరిత్రలో ప్రత్యేక గుర్తింపు కలిగిన శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్‌పీ--1 గని 50 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను సెప్టెంబర్ 2న ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా యాజమాన్యం, గని ఉద్యోగులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ చారిత్రాత్మక వేడుకలకు ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్‌ను సింగరేణి యాజమాన్యం విశిష్ట అతిథిగా ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో ఎస్ఆర్‌పీ--1 గని ఉద్యోగులు, ఐఎన్‌టీయూసీ శ్రేణులు, శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు ఆధ్వర్యంలో రసూల్‌పల్లిలోని ఆయన స్వగృహానికి వెళ్లి డా. బి. జనక్ ప్రసాద్‌కు ఆహ్వాన పత్రికను అందజేసి స్వర్ణోత్సవ వేడుకలకు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జెట్టి శంకర్‌రావు మాట్లాడుతూ, ఐదు దశాబ్దాలుగా బొగ్గు ఉత్పత్తితో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఎస్ఆర్‌పీ--1 గని స్వర్ణోత్సవం ఉద్యోగులు, కార్మికులు, అధికారులు, సింగరేణి కుటుంబ సభ్యులకు ఎంతో ప్రత్యేకమైన సందర్భమని అన్నారు. గని అభివృద్ధిలో ఐదు దశాబ్దాలుగా భాగస్వాములైన ఉద్యోగులు, కార్మికుల సేవలను స్మరించుకుంటూ, వారి కృషికి గౌరవం తెలిపే విధంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఆర్‌పీ--1 గని స్వర్ణోత్సవ వేడుకలకు విశిష్ట అతిథిగా డా. బి. జనక్ ప్రసాద్‌తో పాటు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, సంస్థకు చెందిన వివిధ విభాగాల డైరెక్టర్లు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, ప్రముఖులు హాజరుకానున్నట్లు వివరించారు . 50 ఏళ్ల సింగరేణి సేవా ప్రస్థానానికి ప్రతీకగా నిలిచిన శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్‌పీ--1 గని స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా, వైభవంగా నిర్వహించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గని కార్మికులు, సూపర్‌వైజర్లు, అధికారులు, సింగరేణి కుటుంబ సభ్యులను జెట్టి శంకర్‌రావు కోరారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో డా. బి. జనక్ ప్రసాద్‌ను స్వర్ణోత్సవ వేడుకలకు ఆహ్వానించిన కార్యక్రమంలో కేంద్ర నాయకులు మారేపల్లి బాపు, మైనింగ్ స్టాఫ్ జనరల్ సెక్రటరీ, ఎస్ఆర్‌పీ--1 గని పిట్ సెక్రటరీ పి. శ్రీధర్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీలు ఎంబడి తిరుపతి, శిరాజ్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వార్డు సమస్యలు పట్టించుకోని సభ్యురాలిపై చర్యలు తీసుకోవాలి

## 4వ వార్డు సభ్యురాలు మహేశ్వరిపై ప్రజల అసంతృప్తి..

## పదవి నుంచి తొలగించాలని డిమాండ్

**ఆసిఫాబాద్ ఆర్సీ, ఆగస్టు30 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలంలోని సరండి గ్రామపంచాయతీ 4వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో వార్డు సభ్యురాలు మహేశ్వరి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధి అందుబాటులో ఉండటం లేదని, పలుమార్లు సమస్యలపై సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందన సరిగా లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డులో పారిశుద్ధ్యం, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, రహదారులు తదితర సమస్యలు ఉన్నప్పటికీ వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ చూపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలిచిన ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను వినాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. ప్రజలు పలుమార్లు ఫోన్ ద్వారా సంప్రదించినప్పటికీ స్పందన లేకపోవడం, సమస్యలపై పట్టించుకోకపోవడం పట్ల వార్డువాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రజాప్రతినిధిపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, బాధ్యతారాహిత్యం నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైతే, ప్రజాప్రతినిధిగా కొనసాగించే అంశాన్ని కూడా అధికారులు పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు జవాబుదారీగా పనిచేసే వ్యవస్థ ఉండాలని, వార్డు అభివృద్ధి కోసం బాధ్యత తీసుకునే ప్రతినిధి అవసరమని వారు స్పష్టం చేస్తున్నారు.




# మహిళల భద్రతపై గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు షీ-టీమ్ అవగాహన



**మంచిర్యాల, 30, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు మహిళల భద్రత, రక్షణపై అవగాహన కల్పించేందుకు షీ-టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వేధింపులు లేదా ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు భయపడకుండా సకాలంలో సహాయం పొందడం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరించారు. మంచిర్యాల జిల్లా షీ-టీమ్ విభాగానికి చెందిన ఎం. సతీష్, ఎం. వనిత ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, బాలికల భద్రత, రక్షణలో షీ-టీమ్‌లు పోషిస్తున్న కీలక పాత్రను వారు విద్యార్థినులకు వివరించారు. ఈ సందర్భంగా ఈవ్ టీజింగ్, స్టాకింగ్, సైబర్ వేధింపులు, మహిళలపై జరిగే వివిధ రకాల హింస, వేధింపులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులను సంప్రదించి సకాలంలో సహాయం పొందాలని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె. సరిత, కె. రవళి, ఎం. ప్రణయతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినుల్లో మహిళల భద్రత, స్వీయ రక్షణపై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# 21.1 కి.మీ మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి




**మంచిర్యాల, 30, ఆగస్టు (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ నెక్లెస్ రోడ్ నుంచి గచ్చిబౌలి స్టేడియం వరకు ఆదివారం నిర్వహించిన 21.1 కిలోమీటర్ల మారథాన్‌లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొని మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఆయనతో పాటు మంచిర్యాలకు చెందిన మురికి వెంకట్, బుద్ధినేని స్వరుణ్, అలాగే రఘునాథ్ వెరబెల్లి కుమార్తె అరుణిమ పాల్గొని 21.1 కిలోమీటర్ల పరుగును విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నిత్యం వ్యాయామం, యోగా సాధన చేయాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'ఫిట్ ఇండియా' పిలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. యువతతో పాటు అన్ని వయసుల వారు రోజువారీ జీవితంలో శారీరక వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యమే నిజమైన సంపద అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని రఘునాథ్ వెరబెల్లి అన్నారు.

# సింగరేణిలో ఫైనాన్స్ అధికారుల బదిలీలు

**మంచిర్యాల, 30, ఆగస్టు (ప్రజా జ్యోతి):**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న 10 మంది ఉన్నతాధికారులను బదిలీ చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్ సెల్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో తెలిపారు . జనరల్ మేనేజర్, అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయి అధికారులకు కొత్త పోస్టింగ్‌లు, బాధ్యతలు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. సీహెచ్. మురళీధర్, జీఎం (ఎఫ్అండ్ఏ)ను జీఎం (ఎఫ్అండ్ఏ), కార్పొరేట్‌గా, ఎరుకలి భీబత్స, ఏజీఎం (ఎఫ్అండ్ఏ) ను జీఎం (ఎఫ్అండ్ఏ), ఎస్టీపీపీగా బదిలీ చేశారు. గండి కొమురయ్య, ఏజీఎం (ఎఫ్అండ్ఏ)ను జీఎం (ఎఫ్అండ్ఏ), ఫండ్స్, హైదరాబాద్ కార్యాలయానికి, కోడూరు కవిత, ఏజీఎం (ఎఫ్అండ్ఏ) ను హెచ్ఓడీ (ఐఏ), కార్పొరేట్‌గా నియమించారు. అదేవిధంగా పిన్నింటి సుమలత, ఏజీఎం (ఎఫ్అండ్ఏ)ను ఏజీఎం (ఎఫ్అండ్ఏ), కార్పొరేట్‌గా, శ్రీధర్ బగలూరి, ఏజీఎం (ఎఫ్అండ్ఏ)లిను ఎఫ్అండ్ఏ, శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీ చేశారు. సుధీర్ ఇడుపులపాటి, డీజీఎం (ఎఫ్అండ్ఏ)ను ఎఫ్అండ్ఏ, కేజీఎం ఏరియాకు, ఎం. దామోదర్‌రావు, డీజీఎం (ఎఫ్అండ్ఏ)ను పర్చేజ్, కార్పొరేట్‌కు బదిలీ చేశారు. కె. మధుబాబు, డీజీఎం (ఎఫ్అండ్ఏ)ను ఐఏ, బీపీఏ రీజియన్, శ్రీరాంపూర్ ఏరియాకు, సీలం మోహన్‌రెడ్డి, డీజీఎం (ఎఫ్అండ్ఏ) ను ఐఏ, కేజీఎం రీజియన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు కొత్తగా బాధ్యతలు చేపట్టే అధికారులు సంబంధిత ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయాలని కార్యాలయ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# తుడుం దెబ్బ మండల అధ్యక్షుడిగా పంద్రం సురేష్

**భారీ మెజారిటీతో ఎన్నిక..**

**ఆదివాసీ హక్కుల పరిరక్షణే లక్ష్యమంటూ వెల్లడి**



**వాంకిడి ఆగస్టు 30 (ప్రజా జ్యోతి** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో శనివారం నిర్వహించిన ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నూతన మండల కమిటీ ఎన్నికల్లో సోనాపూర్ సర్పంచ్ పంద్రం సురేష్ మండల అధ్యక్షుడిగా భారీ మెజారిటీతో ఎన్నికయ్యారు మండల అధ్యక్ష పదవికి ఐదుగురు అభ్యర్థులు పోటీ పడగా పంద్రం సురేష్ అత్యధిక ఓట్లు సాధించి విజయం సాధించారు తనతో పాటు మాడవి భీమ్‌రావు, మాడవి బండు కొడప జగన్ సోయం సంజీవ్ తదితరులు అధ్యక్ష పదవికి పోటీ ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతా ఎన్నిక అనంతరం పంద్రం సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న తుడుం దెబ్బ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానన్నారు ఆదివాసీ ప్రజల సమస్యలను తెలుసుకుని వారి హక్కుల పరిరక్షణ కోసం నాయకులు కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని తెలిపారు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు మండలంలోని ఆదివాసీ గ్రామాల్లో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు అభినందనల వెల్లువ పంద్రం సురేష్ మండల అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో తుడుం దెబ్బ నాయకులు కార్యకర్తలు సర్పంచ్‌లు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు అభినంద నలు తెలిపారు నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీ హక్కుల కోసం మరింత బలంగా ఉద్యమాలు చేపట్టాలని ఆకాంక్షించారు

# తల్లపేటలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం



**దండేపల్లి ఆగస్ట్ 30 (ప్రజాజ్యోతి):**దండేపల్లి మండలం తల్లపేట గ్రామంలో హెల్ స్వచ్ఛంద సంస్థ, కార్తికేయన్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత రక్తహీనత (అనీమియా) పరీక్షలు,మెగా ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా రక్త పరీక్షలు చేసి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ప్రముఖ వైద్యురాలు డాక్టర్ రాధిక కిరణ్ హాజరై రోగులను క్షుణ్ణంగా పరీక్షించి, తగిన వైద్య సలహాలు సూచనలు అందజేశారు.? ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుల, మత భేదాలకు అతీతంగా, హిందూ--ముస్లిం అనే తేడా లేకుండా గ్రామ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ శిబిరాన్ని విజయవంతం చేశారని తెలిపారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరికీ సమానమైన వైద్య సేవలు అందించాలనే సదుద్దేశాన్ని ఈ కార్యక్రమం నిరూపించిందని, ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న హెల్ సంస్థను, కార్తికేయన్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కురిసింగి కళావతి, ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి, జిల్లా నాయకులు ఆకుల రాజేందర్, మాజీ ఎంపీపీ గందం శ్రీనివాస్, రాజుగూడ సర్పంచ్ భీమయ్య, తల్లపేట పెరిక సంఘం అధ్యక్షుడు బోడకుంటి కిషన్, దండేపల్లి మండల పెరిక యూత్ ప్రధాన కార్యదర్శి ముత్తే కుమారస్వామి, సంద్యాల వెంకటేష్, మాల మహానాడు దయాకర్, రాజుగూడ ఉపసర్పంచ్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ లచ్చు పటేల్, యువ నాయకులు బోడకుంటి మహేందర్, వార్డు మెంబర్ లచ్చు భాయ్, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దండేపల్లిలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ సమావేశం




**దండేపల్లి, ఆగస్ట్ 30(ప్రజాజ్యోతి)** ఈ నెల 31న దండేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నికల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ మండల ఇన్చార్జీలు తగరపు సత్యం మాదిగ, మల్యాల శ్రీనివాస్ మాదిగ, నాతరి రమేష్ మాదిగ, ఆవుల శ్రీనివాస్ మాదిగ, కొల్లూరి రమేష్ మాదిగలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు, సెప్టెంబరు 9న వరంగల్‌లో నిర్వహించే జాతీయ స్థాయి మహాసభను విజయవంతం చేయడంలో భాగంగా ఈ నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి లింగంపెల్లి శ్రీనివాస్ మాదిగ, మంచిర్యాల నియోజకవర్గ ఇన్చార్జి చిప్పకుర్తి మల్లేష్ మాదిగలు హాజరుకానున్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన, సమ సమాజ నిర్మాణంలో ఎమ్మార్పీఎస్ పాత్రపై సీనియర్ నాయకులు దిశానిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. మండల పరిధిలోని గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్, యువసేన నాయకులు, సీనియర్లు మధ్యాహ్నం 1:00 గంటకు సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామ సభలకు.. ఫోటోలకే పరిమితమా?

**4వ వార్డు సభ్యురాలి తీరుపై స్థానికుల అసంతృప్తి**



**ఆసిఫాబాద్ ఆర్సీ, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామ పంచాయతీ 4వ వార్డు సభ్యురాలు మహేశ్వరి తీరుపై వార్డు ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన ప్రజాప్రతినిధి గ్రామ సభలు, కార్యక్రమాలకు హాజరై ఫొటోలకు మాత్రమే పరిమితమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వార్డులో తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు తదితర సమస్యలు ఉన్నప్పటికీ వాటి పరిష్కారానికి తగిన స్థాయిలో చొరవ కనిపించడం లేదని కొందరు వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలపై పలుమార్లు దృష్టికి తీసుకెళ్లినా స్పందన ఆశించిన స్థాయిలో లేదని వారు ఆరోపిస్తు న్నారు. ప్రజల మధ్య ఉండి సమస్యలను స్వయంగా తెలుసుకోవాల్సిన ప్రజాప్రతినిధులు కేవలం అధికారిక కార్యక్రమాలు, గ్రామ సభల సమయంలో కనిపించి అనంతరం ప్రజలకు అందుబాటులో లేకపోతే తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తుచేసుకుని, వార్డు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరుతున్నారు. ఫొటోలకు కాకుండా.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని వార్డు ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికైనా 4వ వార్డు సభ్యురాలు మహేశ్వరి వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు. అయితే, ఈ ఆరోపణలపై వార్డు సభ్యురాలు మహేశ్వరి స్పందన తెలియాల్సి ఉంది.

# శ్రీరాంపూర్ కాలనీ వాటర్ ట్యాంక్ ప్రాంతంలో ఘనంగా పోచమ్మ జాతర

**భక్తిశ్రద్ధలతో బోనాల కొలుపు**

**తెలంగాణ సాంప్రదాయాలు, ఆచారాలకు ప్రతీకగా పోచమ్మ జాతర**





**మంచిర్యాల, 30, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంపూర్ కాలనీ వాటర్ ట్యాంక్ ప్రాంతంలో ఆదివారం పోచమ్మ జాతరను భక్తిశ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నస్పూర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్ (బీఆర్ఎస్), మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ బండారి సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు అర్కాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి, ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా పోచమ్మ బోనాల జాతరను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మంది కార్మిక కుటుంబాలకు చెందిన మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, పోతరాజుల నృత్యాలు, అమ్మవారి పూనకాలతో శోభాయాత్రగా పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. దీంతో శ్రీరాంపూర్ వాటర్ ట్యాంక్ కాలనీ మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణలో తరతరాలుగా కొనసాగుతున్న ఆచార సంప్రదాయాల్లో పోచమ్మ జాతరకు ప్రత్యేక స్థానం ఉంది. ఇటీవల నూతనంగా పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు నిర్వహించిన నేపథ్యంలో సాంప్రదాయబద్ధంగా తొలి బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతగా కొలిచే పోచమ్మ తల్లికి ఏటా నిర్వహించే జాతరను కాలనీ వాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జాతర సందర్భంగా మహిళలు బోనాలను పోచమ్మ తల్లికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బలిదానం (మేకపిల్ల గావు) కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలను అమ్మవారు చల్లగా చూడాలని కోరుకుంటూ కార్పొరేటర్ బండారి సుధాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం పోచమ్మ తల్లికి అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ , బోనాల పండుగ, పోచమ్మ జాతరలు తెలంగాణ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, ప్రజల విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు. ఆధునిక కాలంలోనూ పట్టణ ప్రాంత ప్రజలు పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను కొనసాగిస్తూ జాతరలను నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత కూడా ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని కోరారు. కాలనీ వాసులు తమ మొక్కులు చెల్లించుకుని పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. జాతర సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.

# బీఆర్ఎస్‌కు షాక్

**డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో పలు వురు కాంగ్రెస్ లో చేరిక**



**ఇచ్చోడ, ఆగష్టు 30, (ప్రజా జ్యోతి )** ఇచ్చోడ మండలం సాత్ నంబర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదిలాబాద్ డీసీ సీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రవీంద్ర నగర్ కాలనీలోని డా. నరేష్ జాదవ్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో సాత్ నంబర్ గ్రామానికి చెందిన బీఆర్ఎ స్ నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్క రించారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షే మం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, గ్రామీ ణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి తమను ఆకట్టుకు న్నాయని పేర్కొన్నారు. డీసీ సీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ కాంగ్రె స్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధా నాలు, ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్య కర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరు తున్నారని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి స ముచిత గౌరవం కల్పిస్తూ, వారి సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సాత్ నంబర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని డా. నరేష్ జాదవ్ పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల ను ఎప్పటికప్పుడు ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామ ని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిలో బీఆర్ఎస్ నాయకులువార్డ్ మెంబర్ పవార్ శివరామ్, జాదవ్ రమేష్, రాథోడ్ దుదిరామ్, రాథోడ్ దేవిదాస్, పవార్ మున్‌సింగ్, పవార్ రోహిదా స్, పవార్ శివకుమార్, జాదవ్‌దిలీప్, పవార్ బలిరా మ్, రాథోడ్ నిశాంత్, రాథో డ్ ధార్మిరామ్, పవార్ సునీ ల్, చౌహన్ రామ్‌దాస్, పవా ర్ శుశీల్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాత్ నంబర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువుల పాక దగ్ధం



**సోనాల, ఆగస్టు 30 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండల పరిధిలోని ఫూల్ సింగ్ నాయక్ తాండలో ఆదివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక రైతు కి చెందిన పశువుల పాకలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు క్షణాల్లో పాక అంతటా వ్యాపించాయి. పాకలో ఉన్న ఎండుగడ్డి, పశువుల మేత, వ్యవసాయ పనిముట్లు పూర్తిగా బూడిదయ్యాయి.మంటలను గమనించిన గ్రామస్తులు నీళ్లతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

## తాంసి లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**రూ.30 లక్షలతో గోదాం**

**నిర్మాణానికి భూమి పూజ**

**పాల్గొన్న ఎంపీ నగేష్**



**తాంసి, ఆగష్టు 30, (ప్రజా జ్యోతి )** తాంసి మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీ కారం చుట్టారు. ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి తో కలిసి ఎంపీ గోడం నగేష్ తాంసి మండలంలో పర్యటించారు. తాంసి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బో రంచు శ్రీకాంత్ రెడ్డి తో కలిసి ఎంపీ నగేష్ పలు కార్యక్ర మాల్లో పాల్గొని అభివృద్ధి పనులను ప్రారంభించారు.తాంసి మార్కెట్ యార్డులో రూ.30 లక్షలతో మంజూరై న గోదాం నిర్మాణానికి ఎంపీ గోడం నగేష్ భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. రైతులకు మార్కెట్ యార్డులో మరింత మెరుగైన సౌక ర్యాలు కల్పించేందుకు గో దాం నిర్మాణం ఉపయోగప డుతుందని మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.అనంతరం మండల కేంద్రంలోని సాయిబాబా మందిరం సమీపంలో నూతనంగా నిర్మించిన సైడ్ డ్రెయిన్ పనులతో పాటు ఎస్సీ కాలనీలో రూ.6 లక్షలతో నిర్మించిన సీ సీ రోడ్డును మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తో కలిసి ఎంపీ గోడం నగేష్ ప్రారంభించా రు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంపీ నగేష్, మా ర్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి లను సన్మానించి, శాలువాతో ఘనంగా స్వాగతించా రు.ఈ కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ తాటిపల్లి గంగాధర్ రావు, ఆదిలాబా ద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ రైల్వే బోర్డు సభ్యులు జి. వి. రమణ, స్థానిక సర్పంచ్ సామ సంతోష్ రెడ్డి, బీజే పీ జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల వెంకటస్వామి, మాజీ ఎం పీపీ అరుణ్, కనపర్తి చంద్ర కాంత్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా లిమిటెడ్ రూ.37,500 కోట్ల బొగ్గు గ్యాసిఫికేషన్ పథకం. లాభమెంత? నష్టమెంత?

కోల్ ఇండియా లిమిటెడ్ రూ.37,500 కోట్ల బొగ్గు గ్యాసిఫికేషన్ పథకం. లాభమెంత? నష్టమెంత?

**గ్యాసిఫికేషన్ పథకం లో ప్రైవేటీకరణ కు తలుపులు తెరిచే అవకాశం**

**కోల్ ఇండియా అభ్యంతరాలతో కొత్త చర్చ.. ప్రభుత్వ రంగ సంస్థలకు సమాన అవకాశాలు కల్పించాలన్న డిమాండ్**

**గ్యాసిఫికేషన్ పథకం ప్రవేశపెట్టాలంటే ప్రథమంగా కోల్ ఇండియా, సింగరేణి ఉద్యోగులకు ఓ ఎన్ జి సి లాంటి చమురు సంస్థలలో శిక్షణ ఇవ్వాలి**

**సింగరేణికి కూడా విలువ ఆధారిత వ్యాపారానికి కొత్త అవకాశాలు**




**మంచిర్యాల, 30, ఆగస్టు (ప్రజాజ్యోతి):** దేశంలో బొగ్గును కేవలం ఇంధనంగా వినియోగించకుండా, దానికి అదనపు విలువను జోడించి అధిక విలువ కలిగిన ఉత్పత్తులుగా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ?37,500 కోట్ల బొగ్గు, లిగ్నైట్ గ్యాసిఫికేషన్ పథకం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. బొగ్గును గ్యాసిఫికేషన్ ద్వారా సింథసిస్ గ్యాస్ (సింగ్యాస్)గా మార్చి, దాని ఆధారంగా ఎరువులు, అమ్మోనియా, మెథనాల్, సింథటిక్ నేచురల్ గ్యాస్, రసాయనాలు, ఇంధనాలు తదితర ఉత్పత్తులను తయారు చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. కేంద్రం 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ లక్ష్యంగా పెట్టుకోగా, ప్రతిపాదిత పథకం ద్వారా సుమారు 75 మిలియన్ టన్నుల బొగ్గు, లిగ్నైట్‌ను గ్యాస్‌పై చేయాలని భావిస్తోంది. ఈ పథకం ద్వారా సుమారు ?2.5 లక్షల కోట్ల నుంచి ?3 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు దాదాపు 50 వేల ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందని అంచనా వేస్తోంది.

**కోల్ ఇండియా అభ్యంతరాలతో చర్చ............**

దేశంలో అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారైన కోల్ ఇండియాకు గ్యాసిఫికేషన్ రంగంలో కీలక పాత్ర పోషించే సామర్థ్యం ఉన్నప్పటికీ, ప్రస్తుత పథకం నిబంధనలపై కొన్ని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా దరఖాస్తులకు ఉన్న పరిమిత గడువు, ప్రాజెక్టు వ్యయాల్లోని కొన్ని అంశాలను ప్రోత్సాహక అర్హతలో పరిగణనలోకి తీసుకోకపోవడం వంటి అంశాలు ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రతికూలంగా మారే అవకాశం ఉందన్న ఆందోళన ఉంది. ప్రైవేట్ సంస్థలతో పోలిస్తే ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రాజెక్టు అనుమతులు, సాంకేతిక పరిశీలనలు, ఆర్థిక నిర్ణయాలు, భాగస్వామ్య సంస్థల ఎంపిక వంటి ప్రక్రియలు ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉంటుంది. దీంతో ప్రభుత్వ రంగ సంస్థలు పోటీలో వెనుకబడకుండా నిబంధనల్లో సమాన అవకాశాలు కల్పించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది.

**బొగ్గుకు అదనపు విలువ...............**

గ్యాసిఫికేషన్ ద్వారా ఇప్పటి వరకు ప్రధానంగా విద్యుత్ ఉత్పత్తి, పారిశ్రామిక ఇంధనంగా వినియోగిస్తున్న బొగ్గును అధిక విలువ కలిగిన రసాయనాలు, గ్యాస్, ఎరువులు, ఇంధనాల తయారీకి వినియోగించే అవకాశం ఉంటుంది. తద్వారా బొగ్గు ఆధారిత సంస్థలకు కొత్త ఆదాయ మార్గాలు ఏర్పడే అవకాశం ఉంది.

**దిగుమతులపై ఆధారపడటం తగ్గే అవకాశం.............**

యూరియా, అమ్మోనియా, మెథనాల్, గ్యాస్ వంటి ఉత్పత్తుల విషయంలో దేశీయ ఉత్పత్తిని పెంచగలిగితే దిగుమతులపై ఆధారపడటాన్ని కొంతమేర తగ్గించవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో ఇంధన, రసాయన రంగాల్లో దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరిగే అవకాశం ఉంది.

**భారీ పెట్టుబడులు.. మార్కెట్ ప్రమాదం............**

గ్యాసిఫికేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు భారీ మూలధన వ్యయం అవసరం. ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకాలు అందించినప్పటికీ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ, సాంకేతికత, ముడిసరుకు వంటి అంశాల్లో సంస్థలపై ఆర్థిక భారం ఉంటుంది. మరోవైపు సింగ్యాస్ నుంచి తయారయ్యే మెథనాల్, అమ్మోనియా, ఎరువులు, సింథటిక్ ఇంధనాల ధరలు మార్కెట్‌లో మారుతూ ఉండటం వల్ల ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యతపై ప్రభావం పడే అవకాశం ఉంది. అందువల్ల కేవలం ఆర్థిక ప్రోత్సాహకం మాత్రమే కాకుండా గ్యాసిఫికేషన్ ఉత్పత్తులకు దీర్ఘకాలిక కొనుగోలు హామీ (అష్యూర్డ్ ఆఫ్‌టేక్) వంటి విధానపరమైన మద్దతు అవసరమన్న అభిప్రాయాలు ఉన్నాయి

**పర్యావరణ అంశాలపై అప్రమత్తత అవసరం........**

గ్యాసిఫికేషన్‌ను క్లీన్ కోల్ టెక్నాలజీగా ప్రోత్సహిస్తున్నప్పటికీ ఇది బొగ్గు ఆధారిత ప్రక్రియ కావడంతో కార్బన్ ఉద్గారాలు, నీటి వినియోగం, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. కార్బన్ క్యాప్చర్, వినియోగం, నిల్వ వంటి సాంకేతికతలను కూడా సమాంతరంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

**దిగుమతి బొగ్గుకు అనుమతి.. మరో కోణం............**

దేశీయ బొగ్గు లభ్యతకు సంబంధించిన అనిశ్చితుల నేపథ్యంలో గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులకు దిగుమతి బొగ్గును కూడా అనుమతించే అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇది ముడిసరుకు కొరతను తగ్గించవచ్చు. అయితే దిగుమతి బొగ్గుపై అధికంగా ఆధారపడితే అంతర్జాతీయ ధరలు, రవాణా వ్యయాలు, సరఫరా అంతరాయాల ప్రభావం ప్రాజెక్టులపై పడే ప్రమాదం ఉంటుంది.

**ప్రభుత్వ రంగానికి సమాన అవకాశాలు అవసరం..........**

గ్యాసిఫికేషన్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు రావడం ద్వారా భారీ పెట్టుబడులు, ఆధునిక సాంకేతికత, వేగవంతమైన నిర్ణయాలు అందుబాటులోకి రావచ్చు. అయితే కోల్ ఇండియా, సింగరేణి వంటి ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థలకు కూడా సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది. బొగ్గు వనరులు, గనుల నిర్వహణలో అనుభవం, మౌలిక వసతులు కలిగిన ఈ సంస్థలు గ్యాసిఫికేషన్‌లో ముందుకు వస్తే ప్రభుత్వ రంగ పాత్ర కొనసాగడంతో పాటు ఉద్యోగ భద్రత, కార్మిక సంక్షేమం, సామాజిక బాధ్యతలకు ప్రాధాన్యం లభించే అవకాశం ఉంటుంది.

**సింగరేణికి కొత్త అవకాశం.............**

తెలంగాణలోని సింగరేణి కాలరీస్‌కు కూడా బొగ్గు గ్యాసిఫికేషన్ భవిష్యత్‌లో కొత్త విలువ ఆధారిత వ్యాపార అవకాశాలను అందించే అవకాశం ఉంది. కేవలం ముడి బొగ్గు ఉత్పత్తి, విక్రయాలకు పరిమితం కాకుండా బొగ్గు ఆధారిత గ్యాస్, రసాయనాలు, ఎరువులు, ఇతర విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వైపు అడుగులు వేస్తే ఆదాయ వనరులను విస్తరించుకునే అవకాశం ఉంటుంది. అయితే సాంకేతికత ఎంపిక, పెట్టుబడి వ్యయం, మార్కెట్ హామీ, పర్యావరణ అనుమతులు, నీటి లభ్యత, ఉత్పత్తి వ్యయం తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. గ్యాసిఫికేషన్ పథకం ప్రవేశపెట్టా లంటే ప్రథమంగా కోల్ ఇండియా, సింగరేణి ఉద్యోగులకు ఓ ఎన్ జి సి లాంటి చమురు సంస్థలలో శిక్షణ ఇవ్వాలిసిన అవరం ఉన్నదని పరిశీలకుల అభిప్రాయం

**కార్మికుల భవిష్యత్తుపై ప్రభావం............?**

గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులతో కొత్త ఉద్యోగాలు ఏర్పడే అవకాశం ఉన్నప్పటికీ, గనుల నుంచి ప్లాంట్ల వరకు సాంకేతికత మారడంతో ఉద్యోగాల స్వభావం కూడా మారవచ్చు. సంప్రదాయ గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కల్పించడం కీలకం. ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర తగ్గి ప్రైవేట్ పెట్టుబడులకు అధిక ప్రాధాన్యం లభిస్తే భవిష్యత్‌లో ఉద్యోగ భద్రత, వేతనాలు, సామాజిక భద్రత, కార్మిక హక్కులపై కూడా చర్చ అవసరం అవుతుంది.

**మరింత స్పష్టత అవసరం........**

గ్యాసిఫికేషన్ పథకంలో ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలా? దరఖాస్తు గడువును పెంచాలా? ప్రాజెక్టు వ్యయాల్లో అన్ని అనుబంధ ఖర్చులను పరిగణనలోకి తీసుకోవాలా? గ్యాసిఫికేషన్ ఉత్పత్తులకు దీర్ఘకాలిక కొనుగోలు హామీ ఇవ్వాలా? పర్యావరణ ప్రమాణాలను మరింత కఠినతరం చేయాలా? కార్మికుల ఉద్యోగ భద్రతకు ప్రత్యేక నిబంధనలు తీసుకురావాలా? కోల్ ఇండియా, సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలకు సాంకేతిక భాగస్వామ్యాలు, జాయింట్ వెంచర్లలో ప్రత్యేక అవకాశం ఇవ్వాలా? అనే ప్రశ్నలకు స్పష్టమైన విధానపరమైన సమాధానాలు అవసరమవుతున్నాయి.

**సమతుల్య విధానంతోనే ప్రయోజనం........**

మొత్తంగా చూస్తే ?37,500 కోట్ల బొగ్గు గ్యాసిఫికేషన్ పథకం భారత బొగ్గు రంగానికి కొత్త దిశను చూపించే అవకాశం ఉంది. బొగ్గును కేవలం కాల్చే ఇంధనంగా కాకుండా విలువ ఆధారిత పారిశ్రామిక ముడిసరుకుగా మార్చడం ద్వారా కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. అయితే భారీ పెట్టుబడులు, మార్కెట్ ధరల అస్థిరత, పర్యావరణ ప్రభావాలు, ముడిసరుకు లభ్యత వంటి సవాళ్లను విస్మరించలేం. కేంద్ర ప్రభుత్వ ప్రజా నిధులతో అమలవుతున్న ఈ పథకంలో ప్రైవేట్ రంగానికి పెట్టుబడుల అవకాశాలతో పాటు కోల్ ఇండియా, సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలకు సమాన పోటీ అవకాశాలు కల్పించడం, కార్మికుల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ, దేశీయ బొగ్గు వినియోగం, ఇంధన స్వావలంబనకు సమతుల్యత కల్పించడం అత్యంత కీలకంగా మారింది.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

**డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 30 (ప్రజా జ్యోతి )**దిరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ను ప్రజల్లోకి బలంగా తీసుకె ళ్లడంతో పాటు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త సమ న్వయంతో పనిచేయాలని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.నరేష్ జాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం డీసీసీ అధ్యక్షులు డా.నరేష్ జాదవ్ నాయకత్వం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ క మిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమా వేశంలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకలా పాలను విస్తృతం చేయడం వంటి పలు అంశాలపై కార్య వర్గ సభ్యులతో సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులకు నియోజకవర్గ అబ్జ ర్వర్లు, మండల కోఆర్డినేటర్లుగా బాధ్యతలు అప్పగిం చినట్లు డా. నరేష్ జాదవ్ తెలిపారు. బాధ్యతలు స్వీక రించిన ప్రతి నాయకుడు పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.పార్టీలో పద వులు పొందిన నాయకులు కేవలం పదవులకే పరిమితం కాకుండా ప్రజల్లో నిరం తరం పనిచేయాలని ఆయన అన్నారు. పార్టీ కార్యక్ర మాలకు దూరంగా ఉండే నాయకులపై, తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వ ర్తించని వారిపై పార్టీ నియ మ నిబంధనల ప్రకారం క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. అలాగే డీసీసీ ఆధ్వర్యంలో వరుసగా నిర్వహించే కార్యవర్గ సమావేశాలకు హాజరుకాని సభ్యుల పనితీరును కూడా పరిశీలించి, అవసరమైతే క్రమశిక్షణ చర్యలు తీసుకుం టామని తెలిపారు మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీల ఏ ర్పాటు విషయంలో ఏకపక్ష నిర్ణయాలకు తావు లేకుండా, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్న నా యకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని డా. నరేష్ జాదవ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నియమ నిబంధనలను ప్రతినా యకుడు, కార్యకర్త తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. పార్టీని బలోపేతం చేయడానికి ఐక్యత, సమన్వయం, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలపై ప్రజలకు విస్తృ తంగా అవగాహన కల్పిం చాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందని డా.నరేష్ జాదవ్ అన్నారు. ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న ఆరోపణలకు పార్టీ నాయకులు వాస్తవాలతో ధీటైన సమాధానం ఇవ్వాల ని సూచించారు. ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ స భ్యులు మీడియా సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందు తున్న ప్రయోజనాలను ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కో రారు. ప్రతి కార్యవర్గ సభ్యుడు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగిం చుకోవాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ కోసం కష్టకా లంలో పనిచేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని డా. నరేష్ జాదవ్ అన్నారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న కార్య కర్తలకు భవిష్యత్తులో సము చిత గుర్తింపు, గౌరవం లభి స్తుందని తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రభుత్వం చేపట్టే నామినేటెడ్ పదవుల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నారు.జి ల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయ దానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ డీసీసీ సాజిద్ ఖాన్, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షులు సుధాకర్ గౌడ్, మాధవ్ పటేల్, చంద్రయ్య, బొల్లారం బాబన్న, కాంగ్రెస్ పా ర్టీ అధికార ప్రతినిధి పసుల చంటి, జిల్లా కాంగ్రెస్ కోశాధి కారి హిమాభిషేక రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇంచా ర్జ్ గౌలి సంజీవ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రట రీలు, సెక్రటరీలు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

# బాసర అమ్మవారిని దర్శించుకున్న మహారాష్ట్ర మాజీ సీఎం





**బాసర ఆగష్టు 30 (ప్రజా జ్యోతి)**పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ బాలాలయంలో మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ శంకర్‌రావు చవాన్ దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారిని ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో అశోక్ చవాన్ దంపతులతో ఆలయ అర్చకులు కుంకుమార్చన పూజ నిర్వహించారు.అనంతరం హారతినిచ్చి అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. పూజా కార్యక్రమం అనంతరం ఆశీర్వచన మండపంలో వారికి ప్రత్యేక సత్కారం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు ప్రవీణ్ పాఠక్, సంజీవ్ పూజారి అశోక్ చవాన్ దంపతులను శాలువాలతో సత్కరించి అమ్మవారి చిత్రపటంతో పాటు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు బాసర మాజీ సర్పంచ్ సతీష్ వర్ రావు బీజేపీ మండల అధ్యక్షుడు సాయినాథ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ పండుగ లలో కళా కారుల పాత్ర అమోఘం

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 30, (ప్రజాజ్యోతి )** హిందువులు జరుపుకునే పండుగలలో కళాకారుల పాత్ర కూడ అమోఘమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.ఆదిలాబాద్‌కు చెందిన విజయ్, రవికళా కారులు తయారు చేస్తున్న వినాయకులను ఆదివారం ఆయన పరిశీలించి వారిని అభినందించారు. అనంతరం కళాకా రులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే గణేష్ ఉత్సవాల కు ఆదిలాబాద్ కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. కళాకారులు ఒక ప్రక్క పర్యావర ణాన్ని రక్షిస్తూ మరోపక్క భక్తుల కోరిక మేరకు గణేష్ విగ్రహాలను తయారు చేస్తు న్నారన్నారు. కేవలం సీజన్ ఉన్నప్పుడే కళాకారుల పని ఉంటదని, మిగతా సమ యంలో వారు తీవ్ర ఆర్థిక పరిస్థితులు బాగుండవని కావున ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ముదిరాజ్ ల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి

**ముదిరాజ్ సమాజం అన్ని రంగాల్లో ముందుకు రావాలి**

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 30, (ప్రజా జ్యోతి)** సమాజ శ్రేయస్సే ధ్యేయంగా జీవిస్తూ, ప్రకృతితో మమేక మై మనుగడ సాగిస్తున్నము దిరాజ్ సమాజం అన్ని రంగాల్లో మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందని, ముదిరాజ్ లసంక్షేమా నికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. ఆదివారం గాంధీ పార్కులో పెద్దమ్మ తల్లి, భీమన్న దేవుని విగ్రహాల ప్రతిష్టాపనను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు బస్టాండ్ ఎదుట పండుగ సాయన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే పాయల శంకర్ ఆవిష్కరించారు. తొలుత పూజలు చే సి సంఘం జెండాను ఆవి ష్కరించారు.ముదిరాజ్‌లు ఆర్థికంగా, సామాజి కంగా, రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ముదిరాజ్ సంఘం అభివృ ద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెద్దమ్మ తల్లి, భీమన్న దేవుడి కృపాకటాక్షాలు ముది రాజ్ సమాజంపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ముదిరా జుల కోసం ఎల్లవేళలా తను ముందుండి పోరాడతానని అన్నారు.

## ఆదిలాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**లేదంటే చైర్మన్ పై కోర్టుకు వెలుతాం**

**బిజెపి కౌన్సిలర్ల హెచ్చరిక**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 30, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించకపోతే చైర్పర్స న్ పై కోర్టుకు వెళ్తామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జోగుర వి అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు.మున్సిపల్ కోఆప్షన్ ఎన్నిక పై కాంగ్రెస్ పార్టీకి బి ఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి జోగు రామన్న సలహాలు సూచనలు ఇస్తున్నారని ఆ రోపించారు. మాజీ మంత్రి, కంది శ్రీనివాసరెడ్డి ఇద్దరు ఒ కటయ్యారనివిమర్శించారు. ఇప్పటి కన్నా ప్రజాస్వామ్య బద్ధంగా కోఆప్షన్ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి, రాకేష్,గంట జీవన్, హనుమాన్లు, మనోజ్, పోషాలు, సతీష్, శివ, బూమ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడిపై తప్పుడు ఆరోపణలా?.. ఇన్‌చార్జి వైఖరిపై విరుచుకుపడ్డ నేతలు



**నేరడిగొండ, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):**బోత్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అబద్ధాలు, తప్పుడు ఆరోపణలు మానుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రఫుల్ చందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, నేరడిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు.నేరడిగొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ వద్ద డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తాము క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నామని, ఎస్ఐఆర్ కార్యక్రమంలో కార్యకర్తలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.వ్యక్తిగత రాజకీయాల కోసం పార్టీ నేతలపై ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. “నువ్వు 300 మందితో వస్తే.. మేము 3,000 మందితో వస్తాం” అంటూ సవాల్ విసిరారు. ఏవైనా విభేదాలు ఉంటే పార్టీ వేదికపైనే చర్చించి పరిష్కరించుకోవాలని, బయట ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలను కించపరిచేలా వ్యవహరించడం సరికాదని వారు పేర్కొన్నారు.

# నేడు సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం





**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 30, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రాంలో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని మెడికల్ గోడౌన్‌లో నిర్మించిన అధునాతన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను నేడు (ఈ నెల 31వ తేదీన ) ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదివారం తెలిపారు. జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని 17 మండలాల పరిధిలో 691 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 42,450 మంది విద్యార్థులతో పాటు 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 6,654 మంది విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. రోజుకు 50 వేల మందికి ఆహారం అందించగల సామర్థ్యంతో ఈ కిచెన్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అమలు భాగస్వామిగా వ్యవహరిస్తుండగా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్ ) నిధుల ద్వారా కిచెన్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన సుమారు 8 వేల చదరపు అడుగుల షెడ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను నిర్మించినట్లు తెలిపారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను అత్యున్నత స్థాయిలో నిర్వహించేందుకు ఫుడ్ ల్యాబ్, మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, ఆర్ఓ వాటర్ ప్లాంట్, బాయిలర్ ప్లాంట్, సెంట్రల్ గ్యాస్ బ్యాంక్, ఆటోమేటిక్ వెజిటబుల్ వాషింగ్ అండ్ కటింగ్ యూనిట్ వంటి ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కిచెన్‌లో ఏర్పాటు చేసిన ఆటోమేటెడ్ స్టీమర్ల ద్వారా గంటకు 5,600 ఇడ్లీలు, ఆటోమేటిక్ దోశ మెషీన్ ద్వారా గంటకు 2,000 దోశలు, ఆటోమేటిక్ పూరీ మెషీన్ ద్వారా గంటకు 3,600 పూరీలు తయారు చేయగల సామర్థ్యం ఉందని తెలిపారు. సాంబార్, కూరల తయారీ యూనిట్ల ద్వారా రెండు గంటల్లో 5 వేల మంది విద్యార్థులకు సరిపడా ఆహారం తయారు చేయవచ్చని, రైస్ కుకింగ్ పరికరాల ద్వారా కేవలం 40 నిమిషాల్లో 1,000 మందికి సరిపడా అన్నం తయారు చేసే సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులకు సమతుల్యమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సూచనల మేరకు వారపు మెనూను రూపొందించినట్లు తెలిపారు. ఈ సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, జన్నారం, మందమర్రి, లక్సెట్టిపేట, దండేపల్లి, కాజీపేట, నెన్నాల్, హాజీపూర్, నాస్పూర్, భీమారం మండలాలు, జగిత్యాల జిల్లాలోని వెల్లటూరు, ఎండపల్లి మండలాలు, పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి, అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. విద్యార్థులు ఉదయం పూట ఆకలితో పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు వెళ్లకుండా ఆరోగ్యకరమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం తీసుకుని ఉత్సాహంగా విద్యను అభ్యసించేలా చేయడమే స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రాం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణంలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులకు అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, పోషకాహారం, ఏకాగ్రత, విద్యాభ్యాసంపై సానుకూల ప్రభావం చూపుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ వివరించారు .

## కోఆప్షన్ సభ్యుల ఎన్నిక జరిగేనా...?

**ఆదిలాబాద్ మున్సిపాలిటీ లో మళ్లీ టెన్షన్**

**ఆదిలాబాద్ బల్దియా పై పట్టుకు కాంగ్రెస్, బిజెపిల ఆరాటం**

**నేడు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలు**




**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 30, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ మున్సి పాలి టీలో మళ్లీ టెన్షన్ నెలకొంది. ఆదిలాబాద్ బల్దియా పై పట్టు సాధించేందుకు ఒక వైపు కాంగ్రెస్, మరో వైపు బిజె పిలు పట్టుబడు తున్నాయి. గత ఎన్నికల్లో చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు బిజెపి కి స్పష్టమైన మెజారిటీవచ్చి నప్పటికీ బిఆర్ఎస్ పార్టీ నే త, మాజీ మంత్రి జోగు రామన్న ఆడిన రాజకీయ నా టకంలో బిజెపి దక్కించు కో లేకపోయింది. అతి తక్కువ స్థానాలను కైవసం చేసుకు న్నప్పటికీ బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి జోగు రామన్న చివరి క్షణంలో కాంగ్రెస్, ఎం ఐఎం పార్టీలకు తమ సభ్య లను అప్పగించడం వల్ల స్వతంత్ర అబ్యర్థుల మద్దతు తో కాంగ్రెస్ పార్టీ చైర్మెన్ పీఠాన్ని, ఎంఐఎం పార్టీ వైస్ చైర్మెన్ ఫీఠాన్ని దక్కించుకు న్నాయి. ఈ లొల్లి అంతకే ముగిసినప్పటికీ మళ్లీ ము నిసిపాలిటీలో లొల్లి మొద లైంది. చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక అనంతరం కోఆప్షన్ సభ్యుల ఎన్నిక జరగాల్సి ఉండగా వాయిదా వేశారు. కోఆప్షన్ సభ్యుల ఎన్నిక గ త రెండు నెలల క్రితం నిర్వ హించినప్పటికీ చివరి క్షణంలో వాయిదా వేశారు. కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలకు బిజెపికి స్పష్టమైన మెజారిటీ ఉండడం వల్ల ఆపార్టీకి కో ఆప్షన్ సభ్యులను నియ మించుకనే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేతులు కలిపి పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. ఐదు గురు కోఆప్షన్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ ఎన్నిక నేడు నిర్వహించనున్నారు. కాంగ్రెస్ పార్టీకి స్పష్ట మైన మెజారిటీ లేకపోవడం వల్ల బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ కి చెందిన చైర్మన్ మరో సారి ఈ ఎన్నికలను వాయి దావేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇదివరకే బిజెపి నాయకులు కౌన్సిలర్ లు జిల్లా కలెక్టర్‌కు వివరి స్తూ కో ఆప్షన్ సభ్యుల ఎన్ని కలు నిర్వహించాలని కోరారు. నేడు మున్సిపల్ కో ఆ ప్షన్ సభ్యుల ఎన్నికలకు అ ధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మున్సిపల్ చైర్మన్ స్థనంను మెజారిటీ ఉన్నా చివరి క్షనంలో చేజారీపోవడం వల్ల కనీసం కోఆప్షన్ సభ్య లతోనైనా మునిసిపాలిటీపై తమపట్టును నిలుపుకోవాలని బిజెపి పట్టుపడుతోంది. ఇదిలా ఉండగా ఆదిలాబాద్ మునిసిపాలిటీ పై బిజెపి పెత్తనం ఏ మాత్రం ఉండ నివ్వవద్దని, తమ ఆదీనం లో నే ఉండాలి అని కాంగ్రెస్ పె ద్దలు పట్టు బడుతున్నారు. అందుకు బిఆర్ఎస్, ఎంఐ ఎంనేతలు కూడా కాంగ్రెస్ కు మద్దతుగా నిలుస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఓ మారు వాయిదా పడ్డ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికలు మళ్లీ జరుగుతాయా లేకా గతంలో మాదిరిగానే చైర్ పర్సన్ తనకు ఉన్న అధికారంతో వాయిదా వేస్తారా అనేది ఉత్కంటగా మారింది.

## వజ్జర్ అటవీ ప్రాంతంలో పులి సంచారం



**సోనాల, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):**సోనాల మండలంలోని వజ్జర్ ఏజెన్సీ పరిసర ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా పులి సంచరిస్తుండటంతో స్థానిక గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. నిన్న దేవుల నాయక్ తండాకు చెందిన రైతు యొక్క దూడ పై పులి దాడి చేసి చంపినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు పలు సూచనలు చేశారు ఒంటరిగా అటవీ ప్రాంతంలోకి, వ్యవసాయ పనులకు గాని వెళ్లొద్దని పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,పులి కనిపించినా లేదా శబ్దాలు విన్నా వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.

## పేదల సొంతింటి కల సాకారం

**పొన్నారిలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 30, (ప్రజా జ్యోతి)** అర్హులైన ప్రతి నిరుపేదకు కుటుంబానికి సొంత గూడు కల్పించి, వారి జీవితాల్లో భరోసా నింపడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం తాంసి మండలం పొన్నారి గ్రామంలో లబ్ధిదారులు లక్ష్మి-- రామన్న దంపతులు నిర్మించు కున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాఖీ పౌర్ణమి సందర్భం గా లబ్ధిదారురాలు లక్ష్మి కలెక్టరేట్ కు వెళ్లి తమ ఇంటి గృహప్ర వేశానికి రావాలని స్వయంగా అందించిన ఆహ్వానాన్ని మన్నించి కలెక్టర్ గ్రామానికి చేరుకున్నారు.దంపతులతో కలిసి నూతన గృహంలోకి ప్రవేశించిన కలెక్టర్, వారికి శాలువా కప్పి నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 400 చదరపు అడుగులకు పైగా విస్తీర్ణంలో నిర్మించిన ఇంటిని, నిర్మాణ నాణ్యత, గదులు, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుపేదల ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రతీకగాని లుస్తోందన్నారు. గృహనిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడవద్దని అధికారులను ఆదేశించారు. మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించి, లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశాలు చేసుకునేలా ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. లక్ష్మి కుటుంబానికి ఇప్పటికే మూడు విడతల బిల్లులు జమయ్యాయ ని, ఇంటి నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో చివరి విడత బిల్లును త్వరలోనే చెల్లిస్తా మని తెలిపారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే లబ్ధిదారులకు నిధులు అందేలా అధికారులు చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.అనంతరం కుటుంబ సభ్యులతో కలెక్టర్ ముచ్చటించారు. పి ల్లల చదువులు, కుటుంబ సమస్యలను అడిగి తెలుసు కుని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. కలెక్టర్‌స్వయంగా తమ ఇంటికి వచ్చి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వ దించడం పై లబ్ధిదారులు లక్ష్మి--రామన్న దంపతులు భావోద్వే గానికి గురయ్యారు. ప్రభుత్వానికి, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలి పారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ నారాయణ, స్థాని క సర్పంచ్ తలారి భూమన్న, ఉపసర్పంచ్ రాంరెడ్డి, హౌసింగ్ పీడీ శంకర్, తహసీల్దార్ జాదవ్ గణేష్, ఎంపీ డీవోగడ్డం మోహన్‌రెడ్డి, ఇంజనీరింగ్, రెవెన్యూ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మేతకు అడవికి వెళ్ళిన ఎద్దుపై పులి దాడి అక్కడికక్కడే మరణించిన ఎద్దు ఘటన స్థలానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు

**పంచనామా నిర్వహించి,నష్టపరిహారానికై నివేదికను ఉన్నత అధికారులకు పంపించాం**

**సిర్పూర్(టి)రేంజ్ పరిధులలో పెద్ద పులుల సంచారం ఉన్న నేపథ్యంలో అనుమతి లేకుండా అడవి ప్రాంతానికి ఎవరు వెళ్ళవద్దు ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్:**



**ఆగస్టు30, సిర్పూర్(టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన మర్సుకోల తెలంగరావు ఎద్దు మేత కోసం రావణ్పల్లి అటవీ ప్రాంతానికి వెళ్ళగా పెద్దపులి దాడిలో మరణించింది. అటవీ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి నష్టపరిహారానికై ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం జరిగింది.సిర్పూర్(టి) రేంజ్ పరిధులలో పెద్దపులుల సంచారం ఉన్న నేపథ్యంలో అనుమతి లేకుండా అటవీ ప్రాంతానికి ఎవరూ వెళ్ళవద్దని ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు.

## జక్కం దాసు జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్

**విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**



**మంచిర్యాల, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 54వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కం జగన్ తన తండ్రి జక్కం దాసు జ్ఞాపకార్థం ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో పలువురు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు హాజరై విజేతలు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడలు యువతలో ఐక్యత, క్రమశిక్షణ, పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బల్లికొండ రమేష్, పుప్పాల స్వర్ణాకర్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఛలో ఐటిడిఏ “ఆదివాసీ మార్చ్” ను విజయ వంతం చేయండి

**తుడుందెబ్బరాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పుర్కబాపూరావు**

**వాల్ పోస్టర్ విడుదల**

**ఇచ్చోడ, ఆగస్టు 30, (ప్రజా జ్యోతి )** ఆదివాసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తుడుం దెబ్బ తల పెట్టిన ఐటీడీఏల ముట్టడిని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పుర్క బాబురావు పిలుపునిచ్చారు.తుడుం దెబ్బ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐ టి డి ఏ ల ముట్టడి కార్యక్రమాల వాల్ పోస్టర్లను ఆదివారం ఇచ్చోడలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోతుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్ర సిడెంట్ పుర్క బాపూరావు,కొడప నగేష్ రాష్ట్ర కార్యదర్శి, ఉయిక సుదర్శన్ తు దుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు,సోయం విక్రమ్ రాష్ట్ర ఉ పాధ్యక్షులు, తుడుం దెబ్బ జి ల్లా అధ్యక్షులు పెందోర్ దాదిరావు, జిల్లా ప్రధాన కార్య దర్శి పుర్కచిత్రు,కనక గణేష్ ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ చేతుల మీదుగా వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుర్కబాపూరావు మాట్లాడుతూ దీర్ఘకాలిక స మస్యలు పరిష్కరించాలని ఐటీడీఏలు ముట్టడి చేప డుతున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 7 - ఏటూరునాగా రం (ఉమ్మడి వరంగల్ ఐటి డిఏ), సెప్టెంబర్ 16 - ఉట్నూర్ (ఉమ్మడి ఆదిలాబాద్ ఐటిడిఏ) సెప్టెంబర్ 21 - భద్రాచలం (ఉమ్మడి ఖమ్మం ఐటిడిఏ), సెప్టెంబర్ 28 - మన్ననూరు (ఉమ్మడి మహ బూబ్ నగర్ ఐటిడిఏ)ల ముట్టడి చేపడుతున్నట్లు వివరించారు. ఆదివాసీ గిరి జనులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మార్చ్‌లను విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిందని అన్నారు.1976 నుండి ఇప్పటి వరకు అక్రమంగా ఎస్టీ జాబితాలో ఉన్నలంబాడీల రిజర్వేషన్ పై జ్యుడీ షియల్ కమిషన్ వేయాలని, ఆర్టిక ల్ 342 సవరణ లేకుండా చేరిన లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించా లని, 5వ షెడ్యూల్ ప్రాంతం లో జీవో నెం. 57 ప్రకారం సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ తో ఐటిడిఏ ద్వారానే పరి పాలన జరగాలని, 29 శాఖ లను పూర్తిగా పునరుద్ధరించాలని,జీవో 3తో సహా29 శాఖల్లో ఆదివాసీలకు ఉన్న ఉద్యోగాలన్నింటినీ కలిపి ఆర్టికల్ 19(5) ప్రకారం టిఏసి చట్ట ఆమోదంతో



భర్తీ చే యాలని, ఏజెన్సీ ఉద్యోగాల నియామకం, ప్రమోషన్లు, బదిలీలు అన్నీ ఐటిడిఏ ద్వారానే చేయాలని,కొత్త జోనల్ విధానాన్ని 5వ షెడ్యూల్‌లో అమలు చేయొద్దని, జీవో 317 ను రద్దు చేయాలని, ఆదివాసీలపై అటవీ అధికారుల దాడులు ఆపాలని, పోడు భూములకు పట్టాలు ఇ వ్వాలని, 2 ఎకరాలు ఉన్న ప్రతి గిరిజన రైతుకు గిరి వి కాస్ బోర్లు ఏర్పాటు చేయా లని,1/70 చట్టాన్ని రద్దు చే సే కుట్రలను ప్రభుత్వం తిప్పికొట్టాలని,ఏజెన్సీడిఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో 75% ఉద్యోగాలు 5వ షెడ్యూల్ అభ్యర్థుల తోనే భర్తీ చేయాలని, కాళేశ్వరం, అన్నారం, మేడిగడ్డ, దేవాదు ల, తుపాకుల గూడెం, సీతా రామ ప్రాజెక్టుల ద్వారా పై దాన ప్రాంత 82 లక్షల ఎక రాలకు 3 పంటలకు నీళ్లు ఇ స్తుంటే, ఏజెన్సీలోని ఆదివా సీ భూములకు కూడా 3 పం టలకు నీళ్లు ఇవ్వాలని, ఏజె న్సీలో వడ్డీ వ్యాపారాలు ఎక్కువయ్యాయని,1960 వ డ్డీ వ్యాపారాల చట్టం ప్రకారం సుమోటోగా కేసులు పెట్టి వడ్డీ వ్యాపారులను జైలుకు పంపాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నైతం జైతు రాజ్ గోండ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి, నైతం రమేష్ తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రసిడెం ట్,మెస్రం శంబూ మెడిగూడ సార్మేడి, మెస్రం మోహన్ ఆదివాసీ సంక్షేమ పరిషత్ జి ల్లా ఉపాధ్యక్షులు, మెడిగూ దరాయి సెంటర్ సర్మేడి, సిడాం మురళి క్రిష్ణ తుడుం దెబ్బ ఆదివాసీ నగర్ పటేల్ ఇచోడ,పెద్ది సంతోష్ జిల్లా ఉపాధ్యక్షులు, ఏ ఎస్ యు నాయకులు పెందోర్ మ హేందర్, కాత్లే పృథ్వీరాజ్, సోయం వినోద్ ఇంద్రవెల్లి, కాత్లే శ్రీధర్ కళాకార్,నైతం పందరి ఆది వాసీ నాయకు లు,పెందోర్ క్రిష్ణ నార్నూర్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవ కమిటీ సభ్యులచే సమన్వయ సమావేశం

**సెప్టెంబర్ 1న తానిషా గార్డెన్‌లో జిల్లా వ్యాప్తంగా గణపతి ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం**

**పాల్గొననున్న జిల్లా వ్యాప్తంగా గల అన్ని గణపతి ఉత్సవాల కమిటీ సభ్యులు, హిందూ సంఘం నాయకులు, స్థానిక కౌన్సిలర్లు, సర్పంచ్‌లు**

**ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 30, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్స వాలను ప్రశాంత వాతావర ణంలో, ఎలాంటి అవాంఛ నీయ ఘటనలకు తావు లే కుండా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించనున్న ట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశా రు. సెప్టెంబర్ 1వ తేదీ మం గళవారం ఉదయం 10:30 గంటలకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తానిషా గార్డెన్‌లో ఈ సమావేశం నిర్వహిం చనున్నారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన నున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల, గ్రామాల, గణపతి మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, హిందూ సంఘాల నాయకులు, స్థానిక కౌన్సిలర్లు, సర్పంచులు, ప్ర జాప్రతినిధులు ఈ సమావే శానికి తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. గణపతి ఉత్సవాల సందర్భంగా మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలు, ట్రాఫిక్ నిర్వహణ, విద్యుత్ భద్రత, డీజేలు మరియు అధిక శబ్దం నియంత్రణ, మహిళలు మరియు చిన్నారుల భద్రత, అగ్నిప్రమాదాల నివారణ తదితర అంశాలపై పోలీస్ శాఖ తరపున నిర్వాహకులకు అవగాహన కల్పించనున్నారు. గణపతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పాటు సామాజిక బాధ్యతతో నిర్వహించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలు కలగకుండా ముందస్తు చర్యలు భాగంగా అవగాహన కల్పించేందుకు యువతతో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గణపతి నవరాత్రులను విజయవంతంగా నిర్వహిం చేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గణ పతి ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, హిందూ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు మరియు ప్రజాప్రతి నిధులు సెప్టెంబర్ 1న జరిగే ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# దూదేకుల సంఘానికి అండగా ఉండివారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**జిల్లా సమావేశంలో కంది శ్రీనివాస రెడ్డి భరోసా**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 30, (ప్రజా జ్యోతి )** దూదేకుల నూర్ భాషా సం ఘ అభివృద్ధికి తన శాయ శక్తుల కృషి చేస్తానని ఆది లాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెం బ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన సంఘ జిల్లా స మావేశానికి ఆయన హాజరయ్యారు. దూదేకులు ఆర్థి కంగా సామాజికంగా రాజ కీయంగా ఎదగాలన్నారు. వారికి ఎల్లప్పుడు అండగా ఉంటానని ఏ అవసర మొ చ్చినా సహాయ సహకార మందించేందుకు సిద్ధంగా ఉంటానని భరోసా ఇచ్చా రు. దూదేకుల నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు కోసం జిల్లా కేంద్రంలో వారి సంఘ భవనం కోసం వారి వినతిని ప్రభుత్వ పెద్దలకు తెలియ చేస్తానన్నారు. ఈ కార్యక్ర మంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, మాజీ డీసీసీడీ చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి, మాజీ ము న్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ , మైనారిటీ సెల్ చై ర్మన్ షాహిద్ అలీ, దూదేకు ల జేఏసీ చైర్మన్ షేక్ బడే సాహెబ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ షుకురుద్దీన్, వైస్ చైర్మన్లు వాహిద్ ఖాన్, షేక్ రఫీక్,జిల్లా అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ సంఘ సభ్యులు దూదేకుల కులస్తులు తది తరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలను చెల్లించి,ప్రతి నెల 1వ తేదీన వేతనాలు అందజేసి ఉద్యోగ భద్రత,పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలి




**సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగు లకు కూడా సమాన పనికి సమాన వేతనం అందజేయాలి**

**ఏజెన్సీలను తొలగించి, మధ్యవర్తి ఏజెన్సీలను రద్దు చేసి నేరుగా ప్రభుత్వ శాఖల ద్వారా లేదా కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్:**

**తెలంగాణ రాష్ట్ర అవుట్సోర్సింగ్ జేఏసీ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు చెంద్యాల రామచందర్:**

**ఆగస్టు30,సిర్పూర్(టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండలం అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవుట్ సోర్సింగ్ జేఏసీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సమావేశాన్ని ఔట్సోర్సింగ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు చెండియాల రామ్ చందర్ ఆధ్వర్యం లో అవుట్సోర్సింగ్ ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. అట్టి సందర్భం లో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సాధారణ సమస్యలపై చర్చించారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు చెండియాల రామచందర్ మాట్లాడుతూ.... ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ముఖ్య సమస్యలైన ఉద్యోగ భద్రతతో పాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి, ప్రతి నెల 1వ తేదీన వేతనాలు అందజేయాలని అన్నారు.పిఎఫ్, ఈఎస్ఐ సక్రమముగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఏజెన్సీలను తొలగించాలని అన్నారు మధ్యవర్తి ఏజెన్సీలను రద్దు చేసి నేరుగా ప్రభుత్వ శాఖల ద్వారా లేదా కార్పొరేషన్ లా ద్వారానే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పై సమస్యలపై అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమ ర్పిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సిర్పూర్ (టి) మండల కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షులుగా షేక్ ఖాజా పాషా,ప్రధాన కార్యదర్శిగా రాణాప్రతాప్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దండ్రే ప్రకాష్,కోశాధికారి చక్రధర్‌లను మండ ల కమిటీగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు చెండియాల రామ చందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెంద్యాల రాంచందర్,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ అంకుష్,జిల్లా కోశాధికారి సొగల రవి, ఉప కోశాధికారి జాడి సుకుదేవ్, కార్యవర్గ సభ్యులు చక్రధర్, సుధాకర్, సాయి లు పాల్గొన్నారు.

# నీట్-పీజీ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 30, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని స్థానిక నలంద కళాశాలలో ఆదివారం నిర్వహిం చిన నీట్–పీజీ ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికం గా తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరును, కేంద్రం లో అభ్యర్థులకు కల్పించిన మౌలిక వసతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్ష గదులను సందర్శించిన కలెక్టర్ నిబంధనల మేరకు పరీక్ష సజావుగా జరిగేలా చూడాలని నిర్వాహకులకు స్పష్టం చేశారు. ఎలాంటిలో పాలకు తావులేకుండాముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కేంద్రంలో మొత్తం 100 మంది అభ్యర్థులు పరీక్షకు హాజర య్యారని తెలిపారు. అభ్య ర్థుల ప్రవేశ ప్రక్రియ, బయో మెట్రిక్ తనిఖీలను పకడ్బం దీగా నిర్వహించాలని అధి కారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘట నలు జరగకుండా భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయా లన్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట అదనపు ఎస్పీ బి. సురేందర్ రావు, డిఎస్పీ జీ వన్ రెడ్డి, డీఐవో గణేశ్ జా దవ్, పరీక్షల లైజన్ అధికారి శ్రీధ ర్, తహసీల్దార్ వేణు,అధికారులు, కళాశాల ప్రతినిధులు తదితరు లు పాల్గొన్నారు.

# సీసీఐ పునఃప్రారంభం కోసం 22వ రోజుకు చేరిన రిలేని రాహార దీక్షలు



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 30, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభం లక్ష్యంగా సీసీఐ సాధన సమితి ఆధ్వ ర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 22వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆదిలాబాద్ రూరల్ మండ లం వాచారా, దిమ్మ గ్రామా లకు చెందిన గ్రామస్తులు దీక్షా శిబిరంలో కూర్చొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చందాల రాజన్న మాట్లాడుతూ సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభం కో సం మాజీ మంత్రి జోగు రామన్న 2014 నుంచి ప్రభు త్వంలో ఉన్న సమయంలోనే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారని తెలిపా రు. ఆయన చేసిన ప్రయ త్నాల ఫలితంగా కేంద్ర మంత్రులు ఆదిలాబాద్ పర్యట నకు వచ్చిన సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సీసీఐ పరిశ్రమను పునః ప్రారంభిస్తామని హామీ ఇ చ్చారని గుర్తు చేశారు.అయి తేనేటికీ సీసీఐ పరిశ్రమపు నఃప్రారంభం కాకపోవడంతో యువతకు ఉద్యోగ అవకా శాలుదూరమవుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీఐ పరిశ్రమ పునః ప్రా రంభానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సీసీఐ పరి శ్రమ పునఃప్రారంభం కోసం ప్రజల పోరాటం కొనసాగు తుందని, రానున్న రోజుల్లో ప్రజలే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీకి తగిన సమాధానం చెబుతారని చందాల రాజన్న అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిస్ అక్బని, సేవ్వా జగదీష్, సాజిత్ తోద్దీన్, యాసం నర్సింగరావు, ఈశ్వర్ దాస్, దయానంద్, కృష్ణారె డ్డి, రామ్ రెడ్డి, గంగాధర్, శ్రీ నివాస్, నారాయణరెడ్డి, న రసయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల లో సెప్టెంబర్ 8,9 తేదీల్లో జరిగే ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



ఏఐకేఎంఎస్ జిల్లా కన్వీనర్ రత్నం పోషన్న

**ఆగస్టు30,సిర్పూర్(టి) కానిస్టెన్సీ కలస్పాండెంట్ ప్రజాజ్యోతి:** సెప్టెంబర్ 8,9 తేదీల్లో మంచిర్యాలలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం. (ఏఐకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయ ప్రదం చేయాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జానకపూర్ లో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని ఏఐకేఎంఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా కన్వీనర్ రత్నం పోషన్న మాట్లాడుతూ.. భారత వ్యవసాయ రంగం తీవ్ర సంక్షే మ స్థితిని ఎదుర్కొంటుందని దీని అంతటికి కారణం భారత పాలక వర్గాలు అనుసరిస్తున్న రైతంగ వ్యతిరేక విధానాలు, సరళీకరణ ఆర్థిక విధానాలే కారణమని ఆయన అన్నారు. భారత ప్రభుత్వం ఢిల్లీ రై తాంగ పోరాటాల సందర్భంగా ఇచ్చినటువంటి హామీలను అమలు చేసే కార్యచరణ ఇంతవరకు చేపట్టకపోవడం రైతన్న యెడల వారి కున్న చిత్తశుద్ధి తెలియజేస్తుంది. అనేక సామ్రాజ్యవాద దేశాలతో పాలకవర్గాలు చేసుకుంటున్న అసమాన ఒప్పందాలు మూలంగా వ్య వసాయ ఉత్పత్తులకు గిట్టు బాటు ధర రావట్లేదని, లేదా కనీసం మద్దతు ధర రావట్లేదు దీనంత టికీ కారణం భారత ప్రభుత్వం, 32 దేశాలతో కుదిరించుకున్న ఒప్పందాలు, ముఖ్యంగా అమెరికాతో కుదిరించుకున్న ఒప్పందాలు, రైతంగానికి గుదిబండగా మారబోతు న్నాయి. తక్షణం ఈ అసమాన ఒప్పందాలను రద్దు చేసుకోవాలని ఆ యన డిమాండ్ చేశారు. బహుళ జాతి కంపెనీలు ఉత్పత్తి చేస్తున్న విత్తనాలు వలన రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది.నకిలీ విత్తనా లు, అవే కాకుండా పర్మిషన్ లేకుండా కోట్లాది రూపాయల వ్యాపా రం జరుగుతోంది దీని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. రాబోయే మహాసభలలో భారత రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొని బలమైన రైతు కూలీ ఉద్యమాన్ని నిర్మించి పాలకుల తప్పుడు విధా నాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని తెలిపారు. కావున సెప్టెంబర్ 8 9 తేదీలలో మంచిర్యాల్ జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కే. ఎమ్.ఎస్. మండల నాయకులు కానజీ వీరన్న, బాబా, అబ్దుల్లా, ఇప్పు జిల్లా నాయకులు బండారి తిరుపతి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, మండల అధ్యక్షులు సమీర్, నాయకులు అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## నేనింతే.. నా తీరు మారదు.. గెలిచిన తర్వాత అంతా నా ఇష్టం!

సరండి 4వ వార్డు సభ్యురాలిపై ప్రజల్లో అసంతృప్తి?



**ఆసిఫాబాద్ ఆర్సీ, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామ పంచాయతీ 4వ వార్డు సభ్యురాలు మహేశ్వరి తీరుపై వార్డు ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్న ట్లు చర్చ సాగుతోంది. ఎన్నికల సమయంలో ప్రజ లకు అందుబాటులో ఉం టామని హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్క రించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధిగా ఉన్నప్పటికీ, సమస్యలపై స్పందన అంతంతమాత్రంగానే ఉందని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రయత్నించినా సరైన స్పందన లభించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ముందు ఒక తీరు.. గెలిచిన తర్వాత మరో తీరు" అన్నట్లుగా పరిస్థితి మారిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గ్రామ సభలు, ప్రజా కార్యక్రమాల్లో ప్రజల సమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి చొరవ చూపాల్సిన సమయంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని వారు అంటున్నారు. వార్డు సభ్యురాలిగా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని, వ్యక్తిగత అభిప్రాయాలకు కాకుండా వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. అయితే, మహేశ్వరి వైపు నుంచి ఈ ఆరోపణలపై అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. ఆరోపణలు, ప్రత్యారోపణలకంటే వార్డులోని వాస్తవ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజాప్రతినిధి బాధ్యత అని స్థానికులు పేర్కొంటున్నారు.

## కూలర్‌ను పక్కకు జరుపుతుండగా కరెంట్ షాక్.. యువకుడు మృతి

**దస్తురాబాద్ :** విద్యుత్ షాక్‌కు గురై ఓ యువకుడు మృతి చెందిన ఘటన నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని పెర్కపల్లి గ్రామానికి చెందిన ఎంబాడి సతీష్ (27) ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. వ్యవసాయ కూలీగా పనిచేస్తున్న సతీష్ శనివారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఇంట్లో ఉన్న ఇనుప ఎలక్ట్రిక్ కూలర్‌ను పక్కకు జరిపే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే దస్తురాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి తండ్రి భీమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## సూర్యాపేటలో ఘనంగా ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాలు.. అమ్మవారిని దర్శించుకున్న జగదీశ్ రెడ్డి

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి భక్తులు తరలివచ్చారు. బోనాల పండుగను పురస్కరించుకొని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ముందస్తుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రాం

**మంచిర్యాలలో కూడా మరో కీలక ముందడుగు**

**50 వేల మందికి ఆహారం అందించే సామర్థ్యంతో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్**

**49,104 మంది విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాహార అల్పాహారం**

**నేడు మంచిర్యాలలో ప్రారంభోత్సవం.. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమసాగర్ రావు**







**మంచిర్యాల, 30, ఆగస్టు (ప్రజాజ్యోతి):** విద్యార్థులు ఉదయం పూట ఆకలితో పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు వెళ్లకుండా.. ఆరోగ్యకరమైన, నాణ్యమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం తీసుకుని ఉత్సాహంగా విద్యాభ్యాసం కొనసాగించేలా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రాంలో భాగంగా మంచిర్యాలలో మరో కీలక ముందడుగు పడింది. మంచిర్యాల అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్‌లోని మెడికల్ గోడౌన్‌లో నిర్మించిన అత్యాధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ను ఆగస్టు 31, సోమవారం ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమసాగర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

### రోజుకు 50 వేల మందికి ఆహారం తయారు చేసే సామర్థ్యం

ఈ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు ప్రతిరోజూ 50,000 మందికి ఆహారం అందించగల సామర్థ్యం ఉంది. తొలిదశలో ఈ కిచెన్ నుంచి జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని 17 మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు అల్పాహారం అందించనున్నారు. మొత్తం 691 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 42,450 మంది విద్యార్థులకు, అలాగే 13 జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 6,654 మంది విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించనున్నారు. అంటే మొత్తంగా 49,104 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ ప్రయోజనం పొందనున్నారు.

### అత్యాధునిక సదుపాయాలతో నిర్మాణం

ప్రభుత్వం కేటాయించిన 8,000 చదరపు అడుగుల షెడ్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను అత్యున్నత స్థాయిలో నిర్వహించేందుకు కిచెన్‌లో ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఫుడ్ ల్యాబ్, మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్తో పాటు అధునాతన ఆటోమేటెడ్ వంట యంత్రాలను ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులకు తక్కువ సమయంలో అల్పాహారం సిద్ధం చేసేలా కిచెన్‌ను రూపొందించారు.

### గంటలో వేలాది ఇడ్లీలు.. దోశలు.. పూరీలు

కిచెన్‌లో ఏర్పాటు చేసిన ఆటోమేటెడ్ స్టీమర్ల ద్వారా గంటకు 5,600 ఇడ్లీలు తయారు చేయవచ్చు. ఆటోమేటిక్ దోశ మెషీన్ ద్వారా గంటకు 2,000 దోశలు, ఆటోమేటిక్ పూరీ మెషీన్ ద్వారా గంటకు 3,600 పూరీలు తయారు చేయగల సామర్థ్యం ఉంది. అలాగే సాంబార్, కూరల తయారీ యూనిట్ల ద్వారా కేవలం రెండు గంటల్లో 5,000 మంది విద్యార్థులకు సరిపడా ఆహారం తయారు చేయవచ్చు. రైస్ కుకింగ్ పరికరాల సహాయంతో కేవలం 40 నిమిషాల్లో 1,000 మందికి సరిపడా అన్నం సిద్ధం చేయగలరు. వంట ప్రక్రియను మరింత పరిశుభ్రంగా, వేగంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆటోమేటిక్ వెజిటబుల్ వాషింగ్ అండ్ కటింగ్ యూనిట్, ఆర్వో వాటర్ ప్లాంట్, బాయిలర్ ప్లాంట్, సెంట్రల్ గ్యాస్ బ్యాంక్ వంటి సదుపాయాలను కూడా ఏర్పాటు చేశారు.

### నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సూచనలతో మెనూ

విద్యార్థులకు ప్రతిరోజూ సమతుల్యమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సూచనల మేరకు వారానికి మెనూను రూపొందించారు.

సోమవారం: ఇడ్లీ -- సాంబార్

మంగళవారం: పూరీ -- ఆలూ కుర్మా

బుధవారం: దోశ -- చట్నీ

గురువారం: ఉప్మా -- చట్నీ

శుక్రవారం: మిల్లెట్ ఇడ్లీ -- సాంబార్

శనివారం: బోండా -- చట్నీ

విద్యార్థులకు రుచితో పాటు అవసరమైన పోషక విలువలు అందేలా మెనూను రూపొందించడం విశేషం. మూడు జిల్లాల్లోని 17 మండలాలకు ప్రయోజనం. ఈ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా మూడు జిల్లాల్లోని 17 మండలాల విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారు. మంచిర్యాల జిల్లా: మంచిర్యాల, బెల్లంపల్లి, జన్నారం, మందమర్రి, లక్సెట్టిపేట, దండేపల్లి, కాజీపేట, నెన్నాల్, హాజీపూర్, నాస్పూర్, భీమారం. జగిత్యాల జిల్లా: వెల్లటూరు, ఎండపల్లి. పెద్దపల్లి జిల్లా: రామగుండం, పెద్దపల్లి, అంతర్గాం, పాలకుర్తి. ఈ మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న వేలాది మంది విద్యార్థులకు కిచెన్ నుంచి ప్రతిరోజూ అల్పాహారం అందించనున్నారు.

### సింగరేణి (ఎస్‌సీసీఎల్) సీఎస్ఆర్ నిధులతో ఆర్థిక సహకారం



ఈ కిచెన్ నిర్మాణానికి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధుల ద్వారా ఆర్థిక సహకారం అందించింది. ప్రభుత్వ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో సింగరేణి సంస్థ అందించిన సహకారం కీలకంగా నిలిచింది.

### హెచ్‌కేఎంసీఎఫ్ అమలు భాగస్వామ్యం

ఈ కార్యక్రమానికి హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ (హెచ్‌కేఎంసీఎఫ్) అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఆధునిక సదుపాయాలతో కూడిన కిచెన్ నిర్వహణ, ఆహార తయారీ, నాణ్యత, పరిశుభ్రత వంటి అంశాల్లో సంస్థ భాగస్వామ్యం కొనసాగనుంది. ఆగస్టు 31న జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో హిస్ గ్రేస్ శ్రీ సత్య గౌర చంద్ర దాస స్వామీజీ, ప్రెసిడెంట్, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ (హెచ్‌కేఎంసీఎఫ్), అలాగే రీజినల్ ప్రెసిడెంట్, ది అక్షయ పాత్ర ఫౌండేషన్ -- తెలంగాణ ఆంధ్రప్రదేశ్, తదితర హెచ్‌కేఎంసీఎఫ్ ప్రతినిధులు పాల్గొననున్నారు.

### విద్యార్థుల ఆరోగ్యం.. విద్యాభ్యాసమే లక్ష్యం

ఉదయం అల్పాహారం తీసుకోకుండా పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు వచ్చే విద్యార్థులు ఆకలి కారణంగా తరగతులపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టలేని పరిస్థితులను అధిగమించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. విద్యార్థులకు ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారు ఆరోగ్యంగా, ఉత్సాహంగా తరగతులకు హాజరై విద్యాభ్యాసంపై దృష్టి సారించేలా చేయనున్నారు. ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ అల్పాహారం అందించడం ద్వారా స్కూల్ బ్రేక్‌ఫాస్ట్‌ప్రోగ్రాం విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యాభ్యాసంపై సానుకూల ప్రభావం చూపనుంది. మంచిర్యాలలో ప్రారంభమవుతున్న ఈ అధునాతన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ మూడు జిల్లాల విద్యార్థులకు నిత్య పోషకాహారాన్ని అందించే కీలక కేంద్రంగా నిలవనుంది.